# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :255 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: మంగళవారం 17-12-2024 పేజీలు:4 వెల: 2.00


### ఈనెల 25లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి..

పెద్దపల్లి,డిసెంబర్ 16: ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో నర్సరీలలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, కంపోస్ట్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, గ్రామం నుంచి వచ్చే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలన్నారు. ప్రజాపాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉపయోగిస్తూ సర్వే చేయాలన్నారు.సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన మేర లాగిన్లు సిద్ధం చేసుకోవాలని, ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని,

## జాబ్ క్యాలెండర్ ప్రకారంగానే ఉద్యోగ నోటిఫికేషన్లు..



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు విభాగాలు, శాఖల్లో ఉద్యోగ ఖాళీలు అంచనా వేసి.. ఆ ప్రకారంగానే టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణ చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరక ఆయన శాసన మండలిలో మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని, కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు నిర్వహించిన అన్ని పరీక్షలను ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. ఇప్పటికే ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశామని, జాబ్ క్యాలెండర్ ప్రకారమే దశలవారీగా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. అలాగే జాబ్ క్యాలెండర్ మేరకు నోటిఫికేషన్లు సైతం విడుదల చేస్తామని, అందులో ఎలాంటి మార్పు ఉండబోదని పేర్కొన్నారు.'కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణను పునఃప్రారంభించాలి' సీఎం చంద్రబాబుకు ఐకాస ఛైర్మన్ విజ్ఞప్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసు రెగ్యులరైజేషన్ అంశాన్ని వెంటనే పరిష్కరించాలని సీఎం చంద్రబాబుకు కాంట్రాక్టు లెక్చరర్ల ఐకాస ఛైర్మన్ కుమ్మరకుంట సురేష్, కోఛైర్మన్ కల్లూరి శ్రీనివాస్‌లు వినతిపత్రం సమర్పించారు. చట్టం-30/2023ను అనుసరించి జీవో114 అమలుతో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కొంత మేరకు మాత్రమే పూర్తయిందని, దీన్ని పునఃప్రారంభించి అందరినీ క్రమబద్ధీకరించాలని వీరు వినతి పత్రం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. అంతేకాకుండా కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసు వివరాలన్నీ నిధి పోర్టల్‌లో ఉన్నాయని, ఆయా శాఖాధిపతుల లాగిన్ నుంచి ఆర్థిక శాఖకు చేరే దశలో న్యాయసలహా కోరుతూ ప్రభుత్వ అడ్వొకేట్ జనరల్‌కు దస్త్రం కూడా సమర్పించారని పేర్కొన్నారు. ఈలోగా సార్వత్రిక ఎన్నికల కోడ్ రావడంతో ప్రక్రియ నిలిచిందని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కాంట్రాక్టు లెక్చరర్లుగా పని చేస్తున్న వారి పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న మే నెల వేతనం కూడా విడుదల చేయాలని ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న గ్రామాలు,పట్టణాలు



హైదరాబాద్, డిసెంబర్ 16 : బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చామని మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు అన్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ పల్లెలకు పోతే చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థాయికి పరిస్థితి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనినిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలిసిపోతున్నదని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భాగంగా సర్పంచులకు పెండింగ్ బిల్లులపై హరీశ్‌రావు ప్రశ్నలేవనెత్తారు. దీనికిగాను మంత్రి సీతక్క సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.691 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ చిన్న కాంట్రాక్టర్లకు సంవత్సరకాలం నుంచి 691 కోట్లు నిధులు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వం గోస పెడుతున్నదని విమర్శించారు. చివరికి వారు గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారని అయినా లాభం లేదని చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని చెప్పారు. 'బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా కేసీఆర్ నాయకత్వంలో తీర్చిదిద్దబడ్డాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వకపోవడంతో ఈ సమస్య వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీయల అవార్డులను ప్రకటిస్తే వాటిలో టాప్ 20లో 19 తెలంగాణ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆ రకంగా పల్లెలను చేశాం. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంఠధా మం పెట్టి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈజీఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారిమళ్లించారు. జీపీ జనరల్ ఫండ్స్.. వాళ్ల డబ్బులు వాళ్లు ఖర్చుపెట్టుకోవడానికి ఆర్థికశాఖ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో చెక్కులు పాసవకపోవడంతో నేడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి, బంగారం కుదవపెట్టి పనిచేస్తే బిల్లులు ఇవ్వరా.ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల బిల్లులు ఇచ్చారు. రూ.5 లక్షలు, రూ.10 లక్షల పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారు. గ్రామ పంచాయతీలకు క్రమంతప్పకుండా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో తెలంగాణకు పోతే చికన్‌గున్యా వ్యాధులు వస్తున్నాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థితికి పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని బట్టి పల్లెలను కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతుంది. ఇది మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే అవమానం. మీ పాలన ఈ విధంగా ఉన్నది. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలైనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదు. ఒకటో తేదీన జీతాలిస్తున్నమని గొప్పగా చెబుతరు.. కానీ జెడ్పీ చైర్మన్లకు జెడ్పీటీసీలు, ఎంపీటీలకు ఇంప్పటికీ వారికి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వారికి స్పష్టమైన తేదీ చెప్పాలి. పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రాజీవ్‌గాంధీ తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామన్నరు. క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామన్నరు. అవేమీ చేయకుండా కనీసం జీతాలు కూడా ఇస్తాలేరు. వారి జీతాలు, పెండింగ్ నిధులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తరో స్పష్టంగా చెప్పాలని' హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాగా, సర్పంచుల పెండింగ్ బిలులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

## ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుంది..



హైదరాబాద్, ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి అన్నారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు.అసెంబ్లీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదన్న విషయం గుర్తించాలని జగదీశ్ రెడ్డి సూచించారు. స్పీకర్ మా నోరు నొక్కుతున్నారని తిట్లు తిట్టేవారికే అవకాశం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్ల రైతుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తిపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలన నుంచి పారిపోతోందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ నిర్వాకంతో ప్రమాదం అంచున 12 వేల స్కూల్స్



హైదరాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో మొత్తం 12 వేల స్కూల్స్ మూత పడే అవకాశం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఐదు లక్షల విద్యా భరోసా ఇస్తా అన్నప్పుడు సంఖ్య పెరగాలి కానీ, ఎందుకు 2 లక్షలు తగ్గింది అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అసెంబ్లీ ఆవరణలో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై అసెంబ్లీలో చర్చించాలని కోరామని అయితే తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని తెలిపారు.

### 10 మంది విద్యార్థులుంటే

10 మంది విద్యార్థులు ఉన్న 4 వేల స్కూల్స్ ను వేరే స్కూల్స్ కి మార్చాలన్నారు సబితారెడ్డి. తమ ప్రశ్నలకు విద్యాశాఖకు సంబంధించి ప్రభుత్వం సమాధానం చెప్పదని అర్థం అవుతుందన్నారు. 1913 జీరో ఎన్ రోల్ మెంట్ అని చెప్తున్నారని తెలిపారు. కేసీఆర్ మన ఊరు మన బడి పేరుతో విద్యా వ్యవస్థలను బలోపేతం చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు 30 హామీలు ఇచ్చిందన్నారు. ఐదు లక్షల విద్యాబరోసా ఇస్తా అన్నప్పుడు సంఖ్య పెరగాలి..కానీ ఎందుకు 2 లక్షలు తగ్గిందని ప్రభుత్వాన్ని నిలదీశారు..మన ఊరు లో భాగంగా స్కూల్స్ లో కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అసెంబ్లీలో బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం పారిపోయిందని అన్నారు. అటు అసెంబ్లీలో.. ఇటు బయట ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదని విమర్శించారు.మేం స్కూళ్లకు వెళ్లి చూస్తామంటే కూడా అనుమతించడం లేదని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైందని పేర్కొన్నారు. విద్యారంగానికి సంబంధించి కాంగ్రెస్ 20 హామీలు ఇచ్చిందని తెలిపారు. కానీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని చెప్పారు.మూసివేయాలని చూస్తున్న స్కూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించాలని సూచించారు.

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్



హైదరాబాద్, డిసెంబర్ 16: కాంగ్రెస్ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌పై తప్పుడు నివేదికలు వెల్లడించిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశామన్నారు. గత నెలలో బడా కాంగ్రాక్టర్లకు ఇచ్చిన రూ.1200 కోట్ల నిధుల్లో సగం ఇస్తే.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని స్పీకర్ కు కూడా విజ్ఞప్తి చేశామనిచెప్పారు. లగచర్ల అంశంపై కూడా సభలో చర్చించాలని స్పీకర్‌ను కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులను అక్రమంగా జైలులో ఉంచిన కాంగ్రెస్ సర్కార్ తీరుపై రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని శాసన సభలో తెలియజేయాలని డిమాండ్ చేశారు.

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

హైదరాబాద్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగులు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు.

## ఆ భూములు వెనక్కి తీసుకుంటాం...



హైదరాబాద్ : పరిశ్రమల వ్యర్థాలతో చెరువుల్లోని చేపలు చనిపోతున్నాయని, ఆ పరిశ్రమలకు ఇచ్చిన భూములు ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయో చెప్పాలని అసెంబ్లీలో ప్రశ్నించారు బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి. ప్రొడక్షన్ ప్రారంభించని పరిశ్రమల వివరాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు ఉత్పత్తి ప్రారంభించని పరిశ్రమల భూములు వెనక్కి తీసుకుంటామన్నారు . అలాగే భూములను మిస్ యూస్ చేస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిశ్రమలపై ఫిబ్రవరి వరకు కమిటీ నివేదిక ఇస్తుందన్నారు తెలంగాణలో35 ప్రాంతాల్లో కొత్త పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. పరిశ్రమల కాలుష్యాలపై చాలా ఫిర్యాదులు వచ్చాయన్నారు. కాలుష్య వ్యర్థాలను శుద్ధి చేయడం లేదని కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. పీసీబీ రూల్స్ ప్రకారం కాలుష్యంపై చర్యలు ఉంటాయన్నారు. పారిశ్రామిక పార్కుల కోసం మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు దుద్దిళ్ల.

### రెండు వర్సిటీలు క్రెడిట్ పాయింట్లలో తేడా ఎందుకు..

ప్రశ్నోత్తరాల సందర్భంగా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన ఓవైసీ మాట్లాడుతూ, జేఎన్టీయూ, ఓయూ వర్సిటీల్లో క్రెడిట్ పాయింట్లలో తేడా ఎందుకని ప్రశ్నించారు. ఆ రెండు వర్సిటీల్లో సిలబస్ సేమ్ ఉన్నాయన్నారు. జేఎన్టీయూ, ఓయూల్లో క్రెడెట్ పాయింట్లలో ఏకరూపత తేవాలన్నారు. డిటేయిన్ అయిన స్టూడెంట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ కు దూరమయ్యారని చెప్పారు. విద్యార్థులను డీటేయిన్ చేస్తే ఆరేళ్లలో ఇంజనీరింగ్ ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు అక్బరుద్దీన్ ప్రశ్నలకు సమాధానంగా త్వరలోనే క్రెడిట్స్,డిటెన్షన్ పై సమావేశం నిర్వహిస్తామన్నారు మంత్రి దామోదర రాజనర్సింహా. మేనేజ్ మెంట్స్ వర్సిటీ వీసీలతో స్పెషల్ మీటింగ్ నిర్వహిస్తామని చెప్పారు.

### కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో ప్రివిలేజ్

హైదరాబాద్,రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. రాష్ట్ర అప్పులపై శాసన సభను, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్‌బీఐ

సంపాదకీయం

మంగళవారం 17-12-2024

# కార్యకర్తల స్థానాన్ని ఆక్రమించిన వ్యూహకర్తలు

నేటి కార్పొరేట్ ప్రపంచానికి తగినట్టు రాజకీయ పార్టీలు మారుతున్నాయి. గతంలో పార్టీలోనే వ్యూహకర్తలు ఉండేవారు. పార్టీ విధానాలకు తగినట్టు ఎన్నికల్లో గెలుపు వ్యూహాలు రచించేవారు. అయితే ఇప్పుడు వారు మాత్రమే సరిపోతారని ఏ పార్టీ అనుకోవటంలేదు.. పదు నైన వ్యూహాల కోసం బయటి సంస్థలను ఆశ్రయిస్తున్నాయి. దేశంలోని చాలా రాజకీయ పార్టీలు వ్యూహకర్తల్ని, వ్యూహ సంస్థల్ని ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఎన్నికల్లో గెలిచేందుకు వారి సేవ ల్ని పొందుతు న్నాయి. ఈ క్రమంలో పార్టీల పని తీరులో, నాయకుల వ్యవహార శైలిలో మార్పు స్పష్టంగా కనిపి స్తోంది. ముఖ్యంగా సామాన్య ప్రజలతోనే కాకుండా కార్యకర్తలతో భేటీలను నాయకులు తగ్గించు కోవటం ఒక ముఖ్యపరిణామం. ఫలితంగా పార్టీ కార్యకర్తల ద్వారా పబ్లిక్ మూడ్ తెలుసుకునే పద్ధతికి దూరమయ్యారు. దాంతో ప్రజలు ఏమనుకుంటున్నారో వారికి ప్రత్యక్షంగా తెలియటం లేదు. తమ వ్యూహకర్తలో, సంస్థలో ఇచ్చే సమాచారం మీదే వారు ఎక్కువగా ఆధారపడుతున్నారు. దాంతో, ఎన్నికల్లో తమకు కలిసొచ్చే పరిస్థితుల కన్నా బెడిసికొట్టే సందర్భాలే ఎక్కువని తెలంగా ణ, ఏపీ ఎన్నికలు నిరూపించాయి.! పార్టీ టిక్కెట్లివ్వటం నుంచి ప్రచారాంశాలు, ప్రాధాన్యతలు, పదవులు, బాధ్యతల కేటాయింపు వరకు అన్నీ వ్యూహకర్తలు-సంస్థలు సర్వే జరిపి ఇచ్చే సమాచారం ఆధారంగా చేస్తున్నారు. ఒకోసారి సర్వే బూచి చూపి నాయకులతో తమ ఇష్టాయిష్టాలను అమలు చేయిస్తుంటారు. ఇక, పార్టీ గెలిస్తే తమవల్లే అంటారు...ఓడితే మాత్రం బాధ్యత వహించవు. 2019లో వైసీపీ 151 స్థానాలు గెలిస్తే, అది తమ క్రెడిట్‌గా చెప్పుకున్న ఐప్యాక్ ..2024లో అదే పార్టీ, 11 స్థానాలకు పడిపోయినపుడు ఓటమికి కూడా సమాన బాధ్యత వహించాలి కదా! కర్నాటకలో, తెలంగాణలో ఆనాడు నెలకొన్న రాజకీయ పరిస్థితులు వాతావరణం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి కారణమయ్యాయి. కానీ, అదంతా తాము నమ్ముకున్న వ్యూహకర్త గొప్పతనమనుకొని పార్టీ వ్యవస్థ మొత్తాన్ని ఆయన చెప్పుచేతల్లో పెట్టింది. ఫలితం..హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘోర పరాజ యం. కాబట్టి ప్రజాదరణ ఉండాలే తప్ప వ్యూహం పన్ని, ప్రభుత్వాధికారుల్ని బదిలీ చేసినట్టు అభ్యర్థులను అటు ఇటు మారిస్తే గెలవరు. రెండు వేల సంవత్సర మొదటి దశకం నుంచి ఈ అవలక్షణాలు మొదలయ్యాయి. పార్టీ కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల- వృత్తుల నాయకుల మాటల్ని రాజకీయ పార్టీలు పరిగణనలోకి తీసుకోవడం లేదు, నేతలకు జనంతో సంపర్కం పోయింది. నెహ్రూ, ఇందిర, వాజ్‌పేయ్ వంటి కేంద్ర నాయకులతో పాటు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ వంటి రాష్ట్ర నాయకులు వివిధ పద్ధతుల్లో జనంతో కలిసిపోయారు. ప్రజల మనోగతంపై పార్టీల స్థాయిలో మథనం జరిగేది. జనాభిప్రాయం తెలుసుకొని, అవసరాలు తీరుస్తూ వారి విశ్వాసం పొందడం ద్వారా గెలవాలనే తలంపే క్రమంగా మరుగునపడుతోంది. పార్టీలు నియమించుకునే వ్యూహకర్తలు -సంస్థల్లోని అత్యధికులు మేనేజ్‌మెంట్ కోర్సులు చేసినవారు. కనీసం గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియను కూడా సమీపంగా చూసి ఉండరు. ప్రజల్ని కేవలం ఓటర్లుగా, ఇంకా చెప్పాలంటే మార్కెట్‌గా చూసే వారి కంటికి రాజకీయ పార్టీ ఒక కమోడిటీగా మారింది. దానిని ఎలాగైనా కొనిపించటమే వారి పని! ఇక్కడ కొనపించటమంటే జనం తో ఓట్లేయించటం. ఈ పొలిటికల్ మార్కెటింగ్ ఎవరు బాగా చేస్తే వారే ఎన్నికల మార్కెట్లో నిలబడతారు. అందుకే, వారి నైపుణ్యాల అమ్ములపొది నుంచి స్కీంలు, రిబేట్లు, డిస్కౌంట్లు, ఆఫర్లు వచ్చాయి. నవరత్నాలయినా, గ్యారెంటీలయినా..వీటి మూలాలు ఈ వ్యూహకర్తల వ్యాపారపు మెదళ్ల నుంచి పుట్టినవే. ఇండియా షైనింగ్, నుంచి బై బై బాబు వరకు, ఇంటికో ఉద్యోగం నుంచి ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని వరకు, సబ్ కే సాత్ సబ్ కా వికాస్ నుంచి బాటింగేతో కాటింగే వరకు ప్రాసలతో కూడిన నినాదాల జోరంతా వ్యూహకర్తల చలువే! నినాదాలతో ప్రజల్ని అమాయ కులను చేసి తమ వైపుకు లాక్కోవాలనుకోవటానికి బదులు.. జనం అసలు ఏం కోరుకుంటున్నారో గ్రహించి, అవి తమ విధానాలుగా ప్రకటించే చొరవ రాజకీయ పార్టీల్లో ఉండాలి. కానీ దురదృష్ట వశత్తు ఇప్పుడు వాటిలో అది తగ్గుతోంది. రాజకీయం వ్యాపారం కాదు, సేవ అనే స్పృహ లోపిస్తోం ది. వ్యూహకర్తల ఎత్తులు-జిత్తుల కన్నా ప్రజల మనోభావాలే తమ రాజకీయ మనుగడను శాసిస్తాయ నే వాస్తవాన్ని పార్టీలు మరచిపోతున్నాయి. కార్యకర్తల్ని లక్ష్యపెట్టడం లేదు. రాజకీయ పార్టీలు ఒకప్పుడు సిద్ధాంతరీత్యా బలంగా ఉండేవి. విధానాలపై చర్చ, మేధో మథనానికి భేటీలు జరిగేవి. విధానపత్రాలు వెలువరించేది. ఎప్పటికప్పుడు శిక్షణా శిబిరాలుండేవి. 1995లో అధికార మార్పిడి తర్వాత సిఎం అయిన చంద్రబాబు, అటు ప్రజాక్షేత్రంలో నిరంతర కార్యక్రమాల్లో, ఇటు పార్టీ కార్యాలయంలో రోజూ సగటున రెండు, మూడు గంటలు గడిపేవారు. అధికారంలో ఉన్నా, దాదాపు అన్ని ప్రధాన పార్టీలకూ కార్యక్రమాలుండేవి. అట్టడుగు స్థాయి సమావేశాలు, ఇంటింటికీ వెళ్లటం, ప్రతి మనిషినీ కలవడం వంటివి తరచూ జరిగేది. వీటన్నిటి ద్వారా ప్రజలతో రాజకీయ నాయకులకు ప్రత్యక్ష బంధం ఏర్పడేది. అది వారి ఆలోచనా విధానాన్ని, పాలనా పద్ధతుల్ని ప్రభావితం చేసేది. ఇప్పుడేమీ జరగట్లేదు, జరిగినా తూతూ మంత్రంగానే! కాలేజీలు, యూనివర్శిటీల్లో 'విద్యార్థి రాజకీయాల' ద్వారా యువతరం రాజకీయాల్లోకి వచ్చే మార్గమొకటి ఉండేది. అక్కడ్నుంచి యువనాయకుల్ని పార్టీలు ఎంపిక చేసుకునే 'క్యాంపస్ సెలక్షన్' పక్రియ అమలయ్యేది. ఫలితంగా ప్రజలనాడి ప్రాధాన్యత తెలిసిన యువతరం రాజకీయాల్లో క్రమంగా ఎదిగేది. పార్టీల్లో ప్రతి ఎన్నిక తర్వాత గెలుపోటముల్ని అధ్యయనం చేసే సమీక్షలుండేవి. చంద్రబాబు 27కు పరిమితమైనప్పుడు గానీ, జగన్మోహన్ రెడ్డి 11కు దిగజారినప్పుడు గానీ, కెసిఆర్ ఆరుమాసాల్లో రెండు ఎన్నికల్లో ఘోరంగా ఓడినపుడు గానీ నిజాయితీ సమీక్షలే జరుగలేదు. ఇక తప్పొప్పులు ఎలా తెలుస్తాయి? పార్టీల బలహీనతలు తెలుసు కాబట్టే వ్యూహ సంస్థలు, వ్యూహకర్తలు వారిని తమ బుట్టలో వేసుకుంటున్నారు. వారి బంధం కొనసాగుతూనే ఉంటుంది!

# బీఆర్ఎస్ నేతల్లో టెన్షన్.. కూల్చివేతల జాబితాలో పార్టీ ఆఫీసు?



హైదరాబాద్,బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతోంది? కీలక నేతలు ఎందుకు టెన్షన్ పడుతున్నారు? పార్టీ పగ్గాలపై వారసుల మధ్య అంతర్గత కలహాలు మొదలయ్యాయా? హైదరాబాద్ పై ఓవర్ల నిర్మాణం నేపథ్యంలో చాలామంది నేతల ఇళ్లు పోతున్నాయా? జీహెచ్ఎంసీ అధికారులు చేపట్టిన సర్వేలో బీఆర్ఎస్ ప్రధాన ఆఫీసు ఉందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. హైదరాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సిటీలో ట్రాఫిక్ నియంత్రించాలంటే ఫ్లైఓవర్ల నిర్మాణం ఒక్కటే సాధ్యమని భావించింది. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు వేస్తోంది. ఫ్లైఓవర్లు ఎక్కడ నిర్మించాలనే దానిపై సర్వే మొదలుపెట్టేసింది జీహెచ్ఎంసీ. దానికి తగ్గట్టుగా మార్కింగ్ చేస్తూ పోతోంది. ఫ్లైఓవర్లకు సంబంధించి భూసేకరణకు నేపథ్యంలో దాదాపు 350 వరకు ఆస్తులు ప్రభావితమయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దాదాపు 90 నివాసాలకు మార్కింగ్ చేశారు అధికారులు. అందులో సినీ, రాజకీయ నేతల నివాసాలున్నాయి. అలా మార్కింగ్ చేసిన వాటిలో తొలుత టీడీపీ ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ ఇల్లు, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, అల్లు అర్జున్ మామ ఇలా కొందరి నేతల ఇళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు చెందిన అరడజను నేతల ఇళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. జీహెచ్ఎంసీ సర్వే ప్రకారం అధికారులు ఆయా ప్రాంతాల్లో మార్కింగ్ చేస్తున్నారట. ఇళ్లు తొలగింపు జాబితాలో కొందరు కాంగ్రెస్ నేతలతోపాటు అరడజను మంది బీఆర్ఎస్‌కు చెందిన నేతలున్నారట. మాగ్జిమమ్ ఇళ్లు పోకుండా పార్కింగ్ ప్రాంతం తీసుకోవాలని ఆలోచన చేస్తున్నారట అధికారులు. అప్పటికీ కుదరని భావిస్తున్న నేపథ్యంలో ఆయా నేతలతో మంతనాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు చేపట్టిన అంతర్గత సర్వేలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు (తెలంగాణ భవన్) సగం పోయే అవకాశముందని కొందరి అధికారులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఆ ప్రాంతం డౌన్ ఉండడం ఒకటైతే, కొద్దిపాటి వర్షం పడితే నీరంతా అక్కడే ఉండిపోతుందని అంటున్నారు. దానికి ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలంటే అక్కడ మరో బ్రిడ్జి నిర్మాణం చేస్తే బాగుంటుందని అంటున్నారు. మూసీ పునరుజ్జీవన విషయంలో ఎలాగైతే ప్రజలను రెచ్చగొట్టారో అలాగే చేయాలన్నది కారు పార్టీ నేతల ఆలోచన చెబుతున్నారు. ఈ విషయం తెలిసి కొందరు కారు పార్టీ నేతలు సైలెంట్ అయ్యారు. మొత్తానికి కూల్చివేతల వ్యవహారం రాజకీయంగా దుమారం రేగడం ఖాయమనే చిన్నపాటి చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో బలంగా సాగుతోంది.

# కమలం మెగా పాచిక!

హైదరాబాద్,రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారాన్ని తమ చెప్పుచేతుల్లోకి తెచ్చుకోవడం కోసం భారతీయ జనతా పార్టీ పలు వ్యూహాలు పన్నుతున్నదనే విషయం అర్థం అవుతూ ఉన్నది. తెలంగాణ వాడైన ఆర్ కృష్ణయ్యకు ఆంధ్రప్రదేశ్ నుంచి మళ్లీ రాజ్యసభ సభ్యత్వం ఇచ్చిన బిజెపి ఆయన నుంచి ఆంధ్ర ప్రదేశ్‌లో రాజకీయంగా ఏ లాభం ఆశిస్తుంది? తెలంగాణ వ్యకికి రాజ్యసభ ఇచ్చినందుకు జగన్ మోహన్ రెడ్డి ఎపిలో తీవ్ర విమర్శను ఎదుర్కోవడం తప్ప రాజకీయంగా లాభపడిందేమీ లేదు. బిజెపికి మాత్రం అక్కడ ఏం ఒరగ పెట్టగలడు. ఆయన వెనుకబడిన తరగతులకు సంబంధించినవాడే కాకుండా బిసిల సంఘానికి జాతీయ అధ్యక్షుడిగా కూడా ఉన్నాడు. స్వయంకృతం వల్ల బలహీనపడి అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) స్థానాన్ని తెలంగాణలో తాను ఆక్రమించుకోవాలనుకుంటున్న బిజెపికి అదే తెలంగాణకు సంబంధించిన కృష్ణయ్యను రాజ్యసభకు పంపి లాభం పొందాలని చూస్తున్నది. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే బయటికి మాత్రం చీటికిమాటికి చంద్రబాబు నాయుడు భజన చేస్తున్న అక్కడి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారానే భవిష్యత్తులో బలపడాలనే ప్రయత్నాలు బిజెపి చేస్తున్నదని అర్థమవుతూనే ఉన్నది. మొదటి నుండి పవన్ కళ్యాణ్ భారతీయ జనతా పార్టీ సహజ మిత్రుడు. అవసరాల కోసం మధ్యలో చంద్రబాబు నాయుడుతో కలిశాడు కానీ, ఆయన భారతీయ జనతా పార్టీకి మిత్రుడే కాకుండా బద్ధ శత్రువులైన చంద్రబాబు నాయుడును భారతీయ జనతా పార్టీని కలపడానికి ఆయన భారతీయ జనతా పార్టీ తరపుననే పని చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు దక్షిణాది రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ పవన్ కళ్యాణ్ మీద కొంత ఆధారపడాలని నిర్ణయించుకున్నట్టు జరుగుతున్న పరిణామాలను బట్టి అర్థం అవుతుంది మనకు. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని భుజాన వేసుకుని చేసిన విన్యాసాలు ఆ విషయాన్ని మరింత స్పష్టం చేస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆరు నెలల క్రితం ఏర్పడిన ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం రోజున వేదిక మీద జరిగిన తతంగం గనుక ఒక్కసారి జ్ఞాపకం చేసుకుంటే అర్థమవుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎటువంటి భవిష్యత్ ప్రణాళికలను రచిస్తున్నారో. అప్పుడే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబునాయుడు అయోమయంగా చూస్తూ ఉంటే ప్రధానమంత్రి ఆయనను దాటేసి నడుచుకుంటూ వెళ్లి చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఇద్దరి మధ్యలో నిలబడి వారితో చేతులు కలిపి పైకి లేపి వేదిక మీద నుండి ప్రజలకు అభివాదం చేయడం ఎటువంటి సంకేతాలను పంపించింది అనుకోవాలి?. ఇప్పుడు మనకు ఆంధ్రప్రదేశ్‌లో భవిష్యత్తు రాజకీయ చిత్రం స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నది. నమ్మదగని తాత్కాలిక మిత్రుడు చంద్రబాబును ఎప్పటికైనా వదిలించుకుని కొణిదెల సోదర త్రయం, వారి సామాజిక వర్గం బలాన్ని ముందు పెట్టి ఆంధ్ర ప్రదేశ్‌లో అధికారంలోకి రావాలన్నది బిజెపి ఆలోచనగా కనిపిస్తున్నది. తెలుగు రాష్ట్రాల రాజకీయాలు ఉన్నట్టుండి సినిమా వాళ్ళ చుట్టూ తిరుగుతున్నాయి. అందులోనూ ఒక సినిమా కు టుంబం ఈ మధ్య బాగా వార్తలకి ఎక్కుతున్నది. చాలా సార్లు చెప్పుకున్నట్టుగానే తమిళనాడు లాగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా రాజకీయాలు సినిమాల మధ్య ఉండే సన్నటి గీత పూర్తిగా చెరిగిపోతున్నట్టు కనిపిస్తున్నది. రాజకీయ నిర్ణయాలను చివరి నిమిషం దాకా అతి గోప్యంగా ఉంచడంలో మహా దిట్ట అని ఆంధ్రప్రదేశ్ ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒకప్పుడు పేరు ఉండేది. అందుకు ఒక ఉదాహరణగా వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కాలంలో లోక్‌సభ స్పీకర్‌గా గంటి మోహన చంద్ర బాలయోగిని నియమించే సమయంలో చంద్రబాబు పాటించిన గోప్యత గురించి ఎప్పుడూ చెప్పుకుంటూ ఉంటారు అందరూ. ఎక్కడో అమలాపురంలో ఉన్న బాలయోగికి చివరి నిమిషం దాకా తెలియదు తాను లోక్‌సభ స్పీకర్ కాబోతున్నానని. హైదరాబాద్‌కు పిలిపించి బేగంపేట విమానాశ్రయంలో విమానం ఎక్కించే వరకు కూడా ఆయనకు విషయం తెలియదు. అందరికీ బాగా గుర్తుండే ఉంటుంది స్పీకర్ పదవికి నామినేషన్ వేయాల్సిన చివరి రోజు అది. ఢిల్లీ విమానాశ్రయం నుంచి లోక్‌సభ దాకా ట్రాఫిక్‌ను ఆపేసి ఆయన వాహనాన్ని పరుగులు పెట్టించి చివరి నిమిషంలో బాలయోగి చేత నామినేషన్ వేయించారు. ఇప్పుడు ఈ ప్రస్తావన ఎందుకంటే నేను మళ్ళీ 90ల నాటి మనిషిని అవుతున్నాను అని చెప్పుకుంటున్న చం ద్రబాబు నాయుడు ప్రముఖ నటులు చిరంజీవి పవన్ కళ్యాణ్‌ల సోదరుడైన కొణిదెల నాగబాబును మంత్రివర్గంలోకి తీ సుకుంటున్నానని ముందే పత్రికా ప్రకటన ఒకటి విడుదల చేశారు. విషయాలను అత్యంత గోప్యంగా ఉంచే ఆ చంద్రబాబుకి ఈ చంద్రబాబుకి ఎటువంటి పోలిక లేదు. సాధారణంగా మంత్రివర్గంలోకి ఎవరిని చేర్చుకున్నా గవర్నర్ దగ్గర ప్రమాణ స్వీకారం చేయించే ఒక గంట ముందు మాత్రమే ఆ అభ్యర్థికి తెలియజేస్తారు. మహా అయితే ఒకపూట ముందు చెప్తారేమో. అంతేకానీ విస్తరణ ఎప్పుడో ఇంకా ముహూర్తం కూడా ఖరారు గాని మంత్రివర్గంలోకి ఫ లానా వ్యక్తిని తీసుకోబోతున్నానని లెటర్ హెడ్ మీద ప్రకటన విడుదల చేయడం ఎక్కడా జరగదు. ఇది కచ్చితంగా ఒత్తిడి కారణంగానే చంద్రబాబు చేశారని చెప్పుకుంటున్నారు బయ ట. సహజంగానే ఈ ఒత్తిడి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నుంచి వచ్చి వుంటుంది. ఎందుకంటే పవన్ కళ్యాణ్ తన అన్న నాగబాబును రాజ్యసభకు పంపాలని అడిగారు. అది సాధ్యం కాదన్నందుకు మంత్రివర్గంలో చేర్చుకోండి, అది కూడా ముందే ఒక అధికారి ప్రకటన చేయండి అని చెప్పి పవ న్ కళ్యాణ్ పట్టుబట్టినట్టున్నారు. అంటే మెగా కుటుంబంలోని రెండో వ్యక్తి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో



భాగస్వామి కాబోతున్నారు. ఈలోగా రాజ్యసభకు రాష్ట్రపతి నామినేట్ చేసే నలుగురు అభ్యర్థుల పదవులు ఖాళీగా ఉన్నాయని అందులో ఒకటి మెగా బ్రదర్స్ పెద్దన్న, ప్రముఖ నటుడు చిరంజీవికి దక్కబోతున్నదని వార్తలు వెలువడ్డాయి. అది భారతీయ జనతా పార్టీ కోటాలో జరగబోతున్నది. మొత్తానికి కుటుంబంలోని ముగ్గురు అన్నదమ్ములు రాజకీయాల్లో ఏదో పదవుల్లో ఉండబోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభకు మూడు స్థానాలు ఖాళీ అయ్యాయి. అలా అనడం కంటే ఖాళీ చేయించారు అం టే కరెక్ట్‌గా ఉంటుంది. అట్లా ఖాళీ అయిన స్థానాల్లోకి భారతీయ జనతా పార్టీ నుంచి మళ్లీ ఆర్. కృష్ణయ్యకే రాజ్యసభ టి కెట్ ఇచ్చారు. ఆయన మధ్యలోనే రాజీనామా చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ స్థానానికి. ఆయ న తెలంగాణ నుంచి గతంలో తెలుగుదేశం పార్టీ తరఫున శా సన సభ్యుడిగా ఎన్నికయిన వ్యక్తి. ఆ తర్వాత వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ ఆయనకు ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యుల కోటాలో రాజ్యసభ పదవి ఇచ్చింది. ఇప్పుడు అర్ధాంతరంగా ఆ పదవికి రాజీనామా చేసి మళ్ళీ భారతీయ జనతా పార్టీలో చేరి మరోసారి రాజ్యసభ సభ్యత్వం తెచ్చుకున్నాడు ఆయన. కృష్ణయ్య తో బాటు రాజీనామా చేసిన ఇద్దరూ బీద మస్తాన్ రావు, మో పిదేవి వెంకటరమణ. ఇందులో బీద మస్తాన్ రావుకు మళ్ళీ తెలుగుదేశం పార్టీ రాజ్యసభ టికెట్ ఇచ్చింది. ఎటూ కాకుం డా పోయిన వాడు మోపిదేవి వెంకటరమణ. మత్స్యకార కు టుంబాల నుంచి వచ్చిన మోపిదేవికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రాధాన్యతనిచ్చింది. శాసనసభకు పోటీ చేసి ఓడిపోతే మండలి సభ్యత్వం ఇచ్చింది. అక్కడి నుండి మళ్ళీ రాజ్యసభ కు కూడా పంపించి గౌరవించింది. అయినా కష్టాల్లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వదిలేసి అధికార పక్షానికి ఎందు కు వలసపోయాడో కారణాలు ఆయనకే తెలియాలి.. పోయినా ప్రయోజనం లేకపోయింది. మిగిలిన ఇద్దరూ లాభపడ్డారు. కానీ ఆయన ఎటూ కాకుండా పోయాడు. ఒక పార్టీ నుంచి గెలిచిన ముగ్గురు రాజ్యసభ సభ్యులను అనైతికంగా రాజీనామా చేయించిన అధికార కూటమిలోనే ఉన్న బిజెపి ఎంఎల్ఎ విష్ణుకుమార్ రాజు చేసిన వ్యా ఖ్యలు ఇక్కడ తప్పనిసరిగా గుర్తు చేసుకోవాలి. 'వాళ్లని నమ్మి జగన్ రాజ్యసభ పదవులు ఇస్తే పార్టీని వీడడం అనైతికం. అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి అధికారం కోల్పోగానే పార్టీ మారడం అనైతికం' అన్నారు విష్ణుకుమార్ రాజు. అది కూడా మళ్లీ అదే పదవి కోసం పాకులాడటం పట్ల అభ్యంతరం తెలిపారాయన. సాంకేతికంగా వారి రాజీనామాలు సరైనవే అయినా నైతికంగా ఇది మంచి పద్ధతి కాదు అన్నారాయన. అధికారంలో ఉండి కూడా ఇటువంటి వ్యాఖ్య చేసినందుకు విష్ణుకుమార్ రాజును అభినందిద్దాం. ఇక చంద్రబాబు నాయుడు ఎటువంటి రాజకీయ ఒత్తిడిలో ఉన్నారో చెప్పుకోవడానికి రెండు అంశాలు మాట్లాడుకోవాలి. ఒక ఒత్తిడి పవన్ కళ్యాణ్ వైపు నుంచి వచ్చింది, ఆయన తన అన్నను మంత్రి వర్గంలోకి తెచ్చుకుంటున్నాడు రాజ్యసభ ఇవ్వనందుకు. రెండవది కుమారుడు మంత్రి అయి న లోకేష్ నుంచి వచ్చింది. లోకేష్‌కు సన్నిహితుడైన సాన సతీష్‌కు రాజ్యసభ ఇవ్వాల్సిందేనన్న ఒత్తిడి బాగా పెరిగిన కారణంగానే నాగబాబుకి ఇవ్వలేకపోయారు అన్న విషయం స్పష్టం. ముందున్నది ముసళ్ళ పండుగ అన్నట్టు చంద్రబాబు నాయుడు ఇంకా అనేక ఒత్తిళ్లు ఎదుర్కోబోతున్నారు రాజకీయంగా అనేది ఈ ఆరు మాసాల్లోనే అర్థమైంది. మొత్తానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారాన్ని తమ చెప్పుచేతుల్లోకి తెచ్చుకోవడం కోసం భారతీయ జనతా పార్టీ పలు వ్యూహాలు పన్నుతున్నదనే విషయం అర్థం అవుతూ ఉన్నది. తెలంగాణ వాడైన ఆర్. కృష్ణయ్యకు ఆంధ్రప్రదేశ్ నుం చి మళ్లీ రాజ్యసభ సభ్యత్వం ఇచ్చిన బిజెపి ఆయన నుంచి ఆం ధ్ర ప్రదేశ్‌లో రాజకీయంగా ఏ లాభం ఆశిస్తుంది? తెలంగాణ వ్యక్తికి రాజ్యసభ ఇచ్చినందుకు జగన్ మోహన్ రెడ్డి ఎపిలో తీవ్ర విమర్శను ఎదుర్కోవడం తప్ప రాజకీయంగా లాభపడిందేమీ లేదు. బిజెపికి మాత్రం అక్కడ ఏం ఒరగ పెట్టగలడు. ఆ యన వెనుకబడిన తరగతులకు సంబంధించినవాడే కాకుం డా బిసిల సంఘానికి జాతీయ అధ్యక్షుడిగా కూడా ఉన్నాడు. స్వయంకృతం వల్ల బలహీనపడి అధికారం కోల్పోయిన భార త రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) స్థానాన్ని తెలంగాణలో తాను ఆ క్రమించుకోవాలనుకుంటున్న బిజెపికి అదే తెలంగాణకు సం బంధించిన కృష్ణయ్యను రాజ్యసభకు పంపి లాభం పొందాలని చూస్తున్నది. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే బయటికి మాత్రం చీటికిమాటికి చంద్రబాబు నాయుడు భజన చేస్తున్న అక్కడి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారానే భవిష్యత్తులో బలపడాలనే ప్రయత్నాలు బిజెపి చేస్తున్నదని అర్థమవుతూనే ఉన్నది. మొదటి నుండి పవన్ కళ్యాణ్ భారతీయ జనతా పార్టీ సహజ మిత్రుడు. అవసరాల కోసం మధ్యలో చంద్రబా బు నాయుడుతో కలిశాడు కానీ, ఆయన జనతా పార్టీకి మిత్రుడే కాకుండా బద్ధ

# కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షానే

అమరావతి,కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ.. అండగా ఉంటుందని ఏపీ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైసీపీ నేతలపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు రైతులకు భరోసాగా నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ పాలనలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13నాటికి- 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ చేసిందని.. కూటమి ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకూ 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని వివరించారు. కలెక్టరేట్ల దగ్గరకు బస్తాలు మోసుకువెళ్లి వైసీపీ నేతలు ఫొటోషూట్ చేశారని విమర్శించారు. గత సీజన్లో గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం సేకరణ ఎందుకు చేపట్టలేదని అన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ధాన్యం కొనుగోలులో అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా వారిని మోసం చేసిందని ఆయన ఆగ్రహించారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను సైతం చంద్రబాబు సర్కారే చెల్లించినట్లు మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఈ ఏడాది సంక్రాంతి రాకముందే రైతులు కళ్లల్లో ఆనందం కనపడుతోందని మంత్రి చెప్పారు. రైతులకు అండగా నిలబడకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్షల కోట్ల బడ్జెట్ వృథాగా మారుతుందన్నారు. అందుకే వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని తెలిపారు. వారికి మంచి చేయాలనే ఉద్దేశంతో నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలో ధాన్యం దిగుబడి అధికంగాఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని చెప్పారు. అలా ఆందోళన చెంది దళారులకు తక్కువ ధరకే విక్రయించవద్దని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కాల్సిందేనని అన్నారు. అందుకు ప్రభుత్వం అన్నీ చర్యలు చేపట్టిందని... ధాన్యంలో తేమ 20 శాతం వరకు ఉన్నా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వర్షం వస్తే ధాన్యం తడిసిపోకుండా రైతులకు అందించేందుకు టార్పాన్లు సైతం మొదటిసారి అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మిల్లర్లకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించామని అన్నారు. కాబట్టి వారంతా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ఉంటే ఏపీలో 2.45లక్షలు ఉండతానికి కారణం జగన్ కాదా అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# సుప్రీం చెప్పిందేంటీ..

న్యూఢిల్లీ, కొంత కాలంగా దేశవ్యాప్తంగా నడుస్తున్న టెంపుల్ రన్‌కు సుప్రీం బ్రేక్ వేసింది. అయోధ్య రామాలయం తర్వాత దేశంలోని పలు మసీదులు కూడా హిందూ దేవాలయాలపై కట్టారంటూ ఇటీవల పిటీషన్లు పోటెత్తాయి. ఢిల్లీ, మధుర, కాశీ, సంభల్.. ఇలా ప్రాచీన కట్టడాల చరిత్ర అంతా కోర్టులు ముందు క్యూ కట్టాయి. ఇక, సర్వేలు చేయడంటూ స్థానిక కోర్టులు కూడా ఆదేశాలు పాస్ చేశాయి. దీనితో, ఒక వర్గం సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో అత్యున్నత న్యాయస్థానం సంచలన ఆర్డర్ జారీచేసింది. కాశీ-మధురా.. ఇతరత్రా కేసుల్లో భారీ ట్విస్ట్ ఇచ్చింది. ఇంతకీ, సుప్రీం ఆర్డర్ చెప్పిందేంటీ..? దీనిపై, రెండు వైపుల వర్గాలు ఏమంటున్నాయి..?

## దేవాలయాలు, మసీదుల్లో సర్వేలు చేపట్టొదన్న సుప్రీం కోర్టు

శతాబ్దాల చరిత్ర.. దశాబ్దాల వివాదాలు.. చరిత్రను తవ్వి తీసి, వివాదాలను పరిష్కరించాలనే ప్రయత్నాలు ఇటీవల కాలంలో మరింత పెరిగాయి. అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత.. కాశీ, మధుర, సంభల్, ఢిల్లీ, లక్నో.. ఇలా దేశవ్యాప్తంగా ఉన్న ప్రాచీన ప్రార్థనా స్థలాల వ్యవహారంలో చారిత్రక వివాదాలన్నీ కోర్టు మెట్లు ఎక్కాయి. భారత పురావస్తు శాఖ కింద ఉన్న మసీదుల్లోనూ సర్వేలు నిర్వహించాలని స్థానిక కోర్టులు ఆదేశాలు ఇచ్చాయి. దీనితో, ఇటీవల సంభల్ మసీదులో సర్వే నిర్వహించే క్రమంలో హింస చెలరేగింది. నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే తాజాగా సుప్రీం కోర్టు సంచలన ఆర్డర్ ఇచ్చింది. దేశవ్యాప్తంగా ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఏ రాష్ట్రంలోనూ దేవాలయాలు, మసీదుల్లో సర్వేలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

## కొనసాగుతున్న సర్వేలు తాత్కాలికంగా ఆపేయాలని వెల్లడి

భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల్లో ప్రస్తుతం, కాశీ, సంభల్ దేవాలయాల్లో కొనసాగుతున్న సర్వేలను కూడా తాత్కాలికంగా ఆపేయాలని వెల్లడించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు దేశంలో ఏ రాష్ట్రంలోనైనా, ఏ కోర్టు అయినా ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లను తీసుకోవద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువరించింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు డిసెంబర్ 12న విచారణ చేపట్టింది. సుబ్రహ్మణ్య స్వామితోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అహ్వాద్, శరద్ పవార్, మనోజ్ కుమార్ ఝా సహా పలువురు నేతలు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వాటన్నింటినీ కలిపి విచారణ జరిపిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన స్పెషల్ బెంచ్.. ఆ సర్వే సంబంధిత అంశాలపై 4 వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## పెండింగ్ కేసుల్లో తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకూడదని స్పష్టం

ఈ కేసు విచారణ సందర్భంగా.. దేశంలోని అన్ని రాష్ట్రాల హైకోర్టులు, జిల్లా కోర్టులకు సుప్రీంకోర్టు కీలక ఆర్డర్ జారీ చేసింది. ప్రార్థనా స్థలాల్లో సర్వేలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లో ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకూడదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్ మసీదు కేసుల్లో విచారణ, సర్వేలకు సంబంధించిన విషయాలను సుప్రీంకోర్టు ప్రస్తావించింది. ప్రార్థనా స్థలాల్లో సర్వేకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తన స్పందనను తెలియజేసేవరకు దీనిపై ఎలాంటి ఉత్తర్వులు గానీ, నిర్ణయం గానీ తీసుకోలేమని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం వెల్లడించింది.

## అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ

అయితే, సుప్రీం ఇచ్చిన తాజా ఆదేశాలను హిందువుల తరఫున వాదిస్తున్న అనేక మంది లాయర్లు వ్యతిరేకించారు. తమ వాదనలు వినకుండా ఆదేశాలు ఇవ్వొద్దని కోరారు. అయితే, ఇలాంటి కేసుల్లో పార్టీలుగా ఉన్నవాళ్లకు మరో నాలుగు వారాల అదనపు సమయాన్ని సుప్రీం కోర్టు కేటాయించింది. అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ప్రార్థనా స్థలాల చట్టం లోని 2,3,4 సెక్షన్లను తొలగించాలని అశ్విని ఉపాధ్యాయ పిటిషన్ వేశారు. సుప్రీం ఆదేశాలపై మాట్లాడుతూ హిందువులు చేస్తున్న పోరాటంలో ఇది చాలా చిన్న అడ్డంకి మాత్రమే అంటూ స్పందించారు.

# జమిలికి బ్రేకులు వేస్తున్న ఎన్డీయేలో రెండు పార్టీలు ?




న్యూఢిల్లీ,జమిలి ఎన్నికల విషయంలో ఎంత ఉత్సాహంగా బీజేపీ ఉందో అంతలా బ్రేకులు పడే పరిస్థితి ఉంది. నిజానికి నరేంద్ర మోడీ 2014లో మొదటి సారి ప్రధాని అయిన నాటి నుంచి బీజేపీ నోట జమిలి మాట వినిపిస్తూనే ఉంది. అది కాస్తా 2019లో అనుకున్నారు. ఇపుడు 2024 వచ్చేసింది. ఇక తథ్యమని గట్టిగా వినిపిస్తున్న వేళ మరోసారి జమిలి ఎన్నికల మీద అయోమయం ఏర్పడింది.జమిలి ఎన్నికలకు సంబంధించి బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టే విషయంలో ఏకంగా పునరాలోచనలో కేంద్రం ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. నిజానికి లోక్ సభలో ప్రవేశపెట్టబోయే బిల్లుల విషయంలో లిస్ట్ లో ఉంచారు కానీ చివరిని అవి కనిపించలేదు. ఈ నెల 16న ఈ బిల్లులను లోక్ సభ ముందుకు రావాల్సి ఉంది. మరి 20తో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగుస్తున్నాయి. దాంతో ఈ సెషన్ లో జమిలి బిల్లులు ఉండవన్నది తెలిపోతోంది.మరి దానికి కారణం ఏమిటి అన్నదే చర్చగా ఉంది. జమిలి ఎన్నికలు పెట్టాలీ అంటే పార్లమెంట్ పదవీకాలంలో మార్పు కోసం అధికరణం 83ని, అసెంబ్లీల పదవీ కాలం సవరణ కోసం అధికరణం 172ని ఎన్నికల నిబంధలన రూపకల్పన కోసం 327ని పూర్తిగా సవరించాల్సి ఉంటుంది.ఇలా కొంచెం క్లిష్టమైన విషయంగానే ఈ బిల్లుల ఆమోదం ప్రక్రియ ఉంటుంది. ఇవన్నీ పక్కన పెడితే ఎండీయే ప్రభుత్వం మూడవసారి అనేక పార్టీలను కలుపుకుని ఏర్పాటైంది. బీజేపీకి పూర్తి మెజారిటీ లేదు. ఏపీలో టీడీపీ బీహార్ నుంచి నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీయూల మద్దతుతోనే ఈ ప్రభుత్వం సాగుతోంది.ఈ నేపథ్యంలో పూర్వం మాదిరిగా బీజేపీ దూకుడు అయితే చేయడానికి వీలు లేని పరిస్థితి ఉంది అని అంటున్నారు. ఈ జమిలి బిల్లుల విషయంలో కూడా అదే జరుగుతోంది అని అంటున్నారు ఎన్డీయేలో రెండు కీలక పార్టీలు జమిలి బిల్లులను అడ్డుకుంటున్నాయని అంటున్నారు. ఆ పార్టీలకు జమిలి ఎన్నికలు నిర్వహించడం అంతగా ఇష్టం లేదని అంటున్నారు. ఆ పార్టీలు సుముఖంగా లేకపోవడంతోనే జమిలి ఎన్నికల బిల్లుని ఈ శీతాకాల సమావేశాల లో చివరి నిముషంలో ప్రవేశపెట్టకుండా వెనక్కి తీసుకున్నారు అన్న ప్రచారం అయితే సాగుతోంది.ఇంతకీ ఆ రెండు పార్టీలు ఏమిటి అన్నదే చర్చగా ఉంది. జమిలి ఎన్నికలు ఎందుకు అవి వ్యతిరేకిస్తున్నాయని కూడా ప్రశ్నలు వస్తున్నాయి. మరో వైపు చూస్తే విపక్షాల నుంచి కొన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు సుముఖంగా ముందుకు రావడం విశేషం. బీఎస్పీ అధినేత్రి మాయావతి జమిలి ఎన్నికలకు పూర్తి మద్దతు ప్రకటించారు. అయితే బీజేపీ మరింత పూర్తి కసరత్తుతో 2025 బడ్జెట్ సమావేశాలలో జమిలి బిల్లులను ప్రవేశపెడుతుందని కూడా అంటున్నారు.

# కాంగ్రెస్ సీన్ రివర్స్... షర్మిల పుణ్యమేనట ?

హైదరాబాద్,ఏపీ కాంగ్రెస్ కి ఏమి పరిస్థితి వచ్చిందని ఇప్పటికీ అంతా అనుకుంటూ ఉంటారు. నలభై శాతం ఓటు షేర్ ఆ పార్టీ సొంతం. అలాంటి పార్టీ విభజన తరువాత ఏపీలో సోదిలో లేకుండా పోయింది అని అంటున్నారు. ఒక్క శాతం ఓటు షేర్ కి పడిపోయింది. దానిని పైకి లేపే పనిలో ఎవరు వచ్చినా ఏమీ చేయలేక పోతున్నారు.వైఎస్సార్ వారసురాలిగా ఉన్న షర్మిల వస్తే కనీసంగా ఓటు షేర్ అయిదారు శాతమైనా పెరుగుతుందని భావించి 2024 ఎన్నికలకు ముందు ఆమెను కాంగ్రెస్ లోకి తెచ్చారు. ఇలా చేరిన వెంటనే అలా పీసీసీ పీఠం అప్పగించారు. అయితే షర్మిల వల్ల కాంగ్రెస్ కి ఇసుమంత కూడా లాభం లేదని తెలిపోతోంది అని అంటున్నారు. ఆమె వన్ సైడ్ రాజకీయాలే ఇందుకు కారణం అంటున్నారు.ఒక వైపే చూడు అన్నట్లుగా ఆమె వైసీపీ వైపే చూస్తూ చేస్తున్న పాలిటిక్స్ తో కాంగ్రెస్ లోని సీనియర్లు వైఎస్సార్ అభిమానులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు అని అంటున్నారు. దాంతో వారంతా కాంగ్రెస్ కి షర్మిలకు దూరంగానే ఉంటూ వస్తున్నారు అని అంటున్నారు.కాంగ్రెస్ ఎప్పటికైనా బాగుపడుతుందని పంటి బిగువున అన్నీ భరించి ఉన్న వైఎస్సార్ సన్నిహితులు ఆయనతో కలసి పనిచేసిన వారు ఈ రోజుకీ ఆ పార్టీ మీద ప్రేమను కొనసాగిస్తున్నారు. వారే షర్మిలకు కాంగ్రెస్ పగ్గాలు అందాయి అంటే మొదట సంతోషించారు. కానీ ఆమె తీరు పూర్తిగా ఏకపక్షంగా వ్యక్తిగత అజెండాతో ఉండడంతో వారంతా జీర్ణించుకోలేకపోతున్నారు అని అంటున్నారు.దాంతో ఇక ఎన్ని ప్రయోగాలు చేసినా ఎవరు పీసీసీ చీఫ్ అయినా కాంగ్రెస్ అయితే ఇప్పట్లో బాగుపడదని ఒక నిర్ణయానికి వచ్చిన వారు అంతా ఆల్టర్నేషన్ వైపు చూస్తున్నారు అని టాక్ నడుస్తోంది. ఎందుకంటే కాలం గడచిపోతోంది. కాంగ్రెస్ ఎత్తి గిల్లడం లేదు. తాను ఇంకా కొనసాగితే తమతో పాటు నమ్ముకున్న వారు కూడా మునిగిపోతారు అన్న కంగారుతోనే వారు



కొత్త స్టెప్ ని కొత్త ఏడాదిలో తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు అని అంటున్నారు. అలా కాంగ్రెస్ లోని వైఎస్సార్ సన్నిహితులు ఆయంతో కలసి పనిచేసిన వారు అంతా అత్యధిక భాగం ఇపుడు వైసీపీలో చేరేందుకు సిద్ధపడుతున్నారని తెలుస్తోంది. రాయలసీమ జిల్లా నుంచి కోస్తా జిల్లాల వరకూ చూస్తే కొందరు పేరు గడించిన సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఉన్నారు.వారు వైసీపీని ఎంచుకుంటున్నారని అంటున్నారు. ఏపీలో కూటమి పార్టీలలో బీజేపీలో చేరేందుకు ఆసక్తి వారికి లేదని వైఎస్సార్ మాదిరిగానే తామూ టీడీపీకి యాంటీ కాబట్టి ఆ వైపు చూడరని అందుకే వైసీపీలోకి వెళ్తారని ప్రచరంలో ఉంది. షర్మిల పీసీసీ చీఫ్ గా వచ్చాక పార్టీ ఎదగకపోవడం తో పాటు మరిన్ని ఇబ్బందులు వస్తున్నాయని భావించే వారు ఈ నిర్ణయానికి వస్తున్నారుట. అదే జరిగితే పార్టీ నుంచి వరస జంపింగులతో కునారిల్లుతున్న వైసీపీకి ఇది ఒక విధంగా ఆక్సిజన్ లాంటిదే అని అంటున్నారు.

# నల్గొండలో బీఆర్ఎస్ క్లోజ్..? కేసీఆర్‌కు జగదీష్ రెడ్డి షాక్

హైదరాబాద్, ఆ ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బాగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుందా ? కారు పార్టీని వలస వ్యవహారం భయపెడుతుందా ? ఆ ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో.. కారు పార్టీని నడిపించే నాయకులే కరువయ్యారా ? ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న గులాబీ బాస్‌ని కలవరపెడుతున్న మరో మ్యాటర్ ఏంటి ? ఆ నియోజకవర్గం ఏది.. అక్కడ పరిస్థితి ఏంటో.. వాచ్ ది స్టోరీ..

ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కు గడ్డు కాలం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్‌కు గడ్డు కాలం నడుస్తోందట. 12 నియోజకవర్గాలు ఉన్న ఉమ్మడి జిల్లాలో కారు పార్టీ దాదాపు ఖాళీ అయినట్టే కనిపిస్తోందట. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ లో చేరిన నాయకులంతా తిరిగి హస్తం గూటికి చేరుకుంటున్నారట. ఓ వైపు వలసల పరంపర కొనసాగుతుండగా.. చేరికలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అగ్రనాయకులు చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలోని హుజూర్ నగర్ నియోజకవర్గంలో కారు పార్టీని నడిపించే నాయకుడే లేకుండా పోవడంతో.. కార్యకర్తలకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని టాక్ నడుస్తోంది.

2019 ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి సైదిరెడ్డి గెలుపు

మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీమారాక.. నియోజకవర్గంలో కారు నడిపే డ్రైవర్ లేక క్యాడర్ మొత్తం పక్కచూపులు చేస్తోందట. 2019 ఉప ఎన్నికల్లో సైదిరెడ్డి గెలుపొందినా.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవాలో ఓటమి పాలయ్యారు. అక్కడ ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయానికి సైదిరెడ్డి పార్టీ మారి బీజేపీలో చేరారు. దాంతో ఆయన్ను కమలం పార్టీ నల్గొండ ఎంపీగా బరిలో దింపింది. కానీ ఆయన అక్కడ కూడా ఓడిపోవడంతో సైలెంట్ అయ్యారట.

ఏడాది నుంచి నియోజకవర్గానికి బీఆర్ఎస్ నుంచి నో ఇంచార్జ్

ఏడాది కాలంగా నియోజకవర్గానికి బీఆర్ఎన్ కొత్త ఇంచార్జ్‌ను నియమించకపోవడంతో.. పార్టీ శ్రేణులు కూడా పరేషన్ అవుతున్నారట. నియోజకవర్గానికి ఓ మాజీమంత్రిని బాధ్యతలు తీసుకోవాలని కేసీఆర్ సూచిస్తున్నా.. ఆయన మాత్రం నాకొద్దని చెబుతున్నారట. నడిపించే వారు లేక.. కొత్త వారు రాక.. క్యాడర్ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని నియోజకవర్గంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. సైదిరెడ్డి పార్టీ మారే సమయంలో కొందరు లీడర్లు మాత్రమే ఆయన వెంట నడిచినా.. మరికొందరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీనికి తోడు సైదిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ద్వితీయ శ్రేణి నాయకులు ఎదగడానికి.. ఏ మాత్రం అవకాశం ఇవ్వకపోవడంతో ఆ పార్టీ పరిస్థితి.. ఇప్పుడు అత్యంత దయనీయంగా తయారైందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

హుజూర్ నగర్ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ విజయం

ఇక హుజూరాబాద్ నియోజకవర్గం మొదట నుంచి కాంగ్రెస్ కంచుకోట. 2009,



2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నుంచి గట్టిగా పాతుకుపోయిందట. 2018లో ఉత్తం కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత.. అధిష్టానం ఆదేశంశాల మేరకు నల్గొండ ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. ఆయన రాజీనామాతో 2019లో జరిగిన ఉపఎన్నికల్లో.. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన సైదిరెడ్డి గెలుపొందారు. అయితే అప్పటికీ నియోజకవర్గంలో కారుపార్టీ పరిస్థితి అంతంత మాత్రమేనని చెబుతున్నారు.

2009, 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ విక్టరీ

కాంగ్రెస్ సీనియర్ నేత, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.. 2009 నుంచి ఇక్కడ నుండి ప్రాతినిత్యం వహిస్తుండడంతో.. కాంగ్రెస్ పార్టీకి మొదటినుంచి ఇక్కడ గట్టి పట్టు ఉందని అంటున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న క్యాడర్‌ని అయినా.. నడిపించే నాయకుడు లేకుండా పోయారని బీఆర్ఎస్ శ్రేణులు వాపోతోన్నారట. తమను ముందుకు నడిపే లీడర్ కావాలంటూ వారంతా హైకమాండ్‌ను కోరుతున్నారట. కనీసం జిల్లాలో బీఆర్ఎస్‌కు పెద్దదిక్కుగా ఉన్న మాజీమంత్రి జగదీష్ రెడ్డిని అయినా.. హుజూర్ నగర్ ఇంచార్జ్ బాధ్యతలు తీసుకోవాలని కోరుతున్నా.. ఆయన మాత్రం ససేమీరా అంటున్నట్టు సమాచారం.

గులాబీ బాస్ ను కలవరపెడుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు

మరోవైపు గులాబీ బాస్‌ను స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం కూడా కలవరపెడుతుందట. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట మినహా అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులతో పాటు బడా, చోటా లీడర్లు అందరూ గంపగుత్తగా కాంగ్రెస్ గూటికి చేరిపోవడం బీఆర్ఎస్ అధినేతకు తలనొప్పిగా మారిందట. దీంతో రాబోయే రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో కారు పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులే కరువయ్యారనే వాదనలు వినిపిస్తున్నాయి. గడ్డు కాలాన్ని అధిగమించేందుకు బీఆర్ఎస్ ఏం యాక్షన్ తీసుకుంటుంది. పార్టీ క్యాడర్‌ని మళ్లీ యాక్టివ్ చేసే బాధ్యతలను కేసీఆర్ ఎవరికి ఇస్తారు ? స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కి పరాభవం తప్పదా అని చర్చ నడుస్తోంది.

# గెలిచినా వికసించని ఏపీ బీజేపీ!



ఏపీలో బీజేపీ పరిస్థితి ఏంటో కానీ సీట్లూ ఓట్లూ ఈసారి దండీగా వచ్చినా ఉనికి పోరాటమే చేస్తోంది. టీడీపీ కూటమిలో మూడవ పార్టీగా ఉన్నా కూడా పెద్దగా గుర్తింపు అయితే లేదు. నిన్నటికి నిన్న స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రిలీజ్ లోనూ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి కనిపించలేదు. ఈ డాక్యుమెంట్ మీద చంద్రబాబు పవన్ మాత్రమే సంతకాలు చేసి రిలీజ్ చేశారు.ఈ ఏడాదిలో బీజేపీకి ఏపీలో రాజకీయంగా మంచి రోజులే వచ్చాయి. సార్వత్రిక ఎన్నికల వరకూ జనసేనతో పొత్తు ఉన్నా పెద్దగా పొలిటికల్ సీన్ లోనికి రాని బీజేపీ టీడీపీతో పొత్తు ప్రకటన రాగానే జోరు పుంజుకుంది. బీజేపీ సీట్ల కోసం పోటీ పెరిగింది. ఎందుకంటే పొత్తులు ఉంటే బీజేపీకి ఎపుడూ గెలుపు పిలుపు వినిపిస్తుంది. ఇది అనేకసార్లు జరిగింది.అది 2024 ఎన్నికల్లోనూ రుజువు అయింది. పది అసెంబ్లీ సీట్లకు బీజేపీ పోటీ చేస్తే ఎనిమిది సీట్లను గెలుచుకుంది. రాయలసీమ లాంటి చోట్ల కూడా కమలం జెండా ఎగిరింది. అంటే అసెంబ్లీ వరకూ చూస్తే ఎనభై శాతం సక్సెస్ రేటు కొట్టింది అన్న మాట. ఇక పార్లమెంట్ సీట్లు ఆరింటిని బీజేపీ తీసుకుని పోటీ చేస్తే అందులో మూడింటిని గెలిచింది. అంటే ఇది యాభై శాతం సక్సెస్ రేటు అన్న మాట.గెలిచిన తరువాత కేంద్రంలో ఒక సహాయ మంత్రి పదవి బీజేపీకి దక్కింది. అలాగే ఏపీ కేబినెట్ లో ఒక మంత్రి పదవి దక్కింది. అయితే ఏపీలో ఎక్కడ చూసినా టీడీపీ జనసేన హవాయే కనిపిస్తోంది తప్ప బీజేపీ ఊసు అయితే పెద్దగా లేదని అంటున్నారు. బీజేపీలో ఎందరో సీనియర్ నెతలు ఉన్నారు. ఇక ఎంపీలలో చూస్తే దగ్గుబాటి పురంధేశ్వరి, సీఎం రమేష్ వంటి వారు కనిపిస్తారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా సుజనా చౌదరి ఆది నారాయణరెడ్డి వంటి వారు ఉన్నారు.రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విష్ణు కుమార్ రాజు లాంటి వారూ ఉన్నారు.ఇక బీజేపీ పెద్దలతో ఎంతో సాన్నిహిత్యం ఉన్న సత్యకుమార్ మంత్రిగా కూటమి ప్రభుత్వంలో ఉన్నారు. ఇలా బీజేపీకి మంచి లీడర్లు ఉన్నా కూడా ఏపీలో ఆ పార్టీ తనదైన రాజకీయ ముద్ర అయితే బలంగా వేయలేకపోతోంది అని అంటున్నారు. జనంలోకి ఎపుడూ టీడీపీ జనసేన మాత్రమే చర్చకు వస్తున్నాయి.అంతే కాదు నామినేటెడ్ పదవుల విషయంలోనూ బీజేపీని పెద్దగా పట్టించుకోవడం లేదు అన్న మాట ఉంది. నాలుగు ఎమ్మెల్యేలు ఉంటే ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చి 2014లో కేబినెట్ కూర్పు చేసిన చంద్రబాబు ఈసారి ఎనిమిది మంది గెలిస్తే ఒక్కరికే ఇచ్చారు. కీలక విషయాలలో చర్చించేందుకు పవన్ కళ్యాణ్ తోనే కలుపుకుని ముందుకు సాగుతున్నారు.సాధారణంగా అధికారంలో ఉన్నపుడే ఆయా పార్టీలు మరింత పటిష్టంగా మారతాయి. విస్తరించేందుకు మార్గాలు చూసుకుంటాయి. బీజేపీ మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నట్లుగానే ఉందని అంటున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి టీడీపీ ఎంపీలు అవసరం కావడంతో ఏపీ బీజేపీ కంటే టీడీపీకి ఎక్కువ విలువ ఇవ్వాల్సి వస్తోంది అని అంటున్నారు. అదే విధంగా క్రౌడ్ పుల్లర్ అని ఇమేజ్ ఉన్న నేత అని పవన్ కళ్యాణ్ కి ఎక్కువ ప్రాధాన్యతను బీజేపీ పెద్దలు ఇస్తున్నారు. దాంతో ఎక్కడా ఏపీ బీజేపీ నేతలు కనిపించడం లేదని అంటున్నారు.ఇదే విధంగా ఉంటే సీట్లు పెరిగినా పదవులు దక్కినా బీజేపీ జనంలో వికసించడం మాత్రం కలగానే మారుతుందని అంటున్నారు. ఏపీ బీజేపీ ఇలా కట్టిపడేసి నట్లుగా ఉండడం అయితే రానున్న కాలంలో రాజకీయంగా చూస్తే కనుక ఇబ్బందిగానే ఉంటుందని అంటున్నారు.

# రాజకీయాల్లోకి మంచు మనోజ్ దంపతులు!

హైదరాబాద్, మంచు మనోజ్ దంపతులు రాజకీయాల్లోకి రానున్నారని తెలుస్తోంది. శోభా నాగిరెడ్డి జయంతి వేడుకల వేళ ఈ విషయంపై కీలక ప్రకటన చేయనున్నారు. మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో మొదలై వివాదం ఇప్పుడు మరో టర్న్ తీసుకోనుంది. తన ఫ్యామిలీకి లైఫ్ థ్రెట్ ఉందని ఆరోపిస్తూ వస్తున్న మంచు మనోజ్ రాజకీయాల్లోకి వస్తున్నట్టు తెలుస్తోంది. భార్య మౌనికతో కలిసి ఇవాళ కీలక ప్రకటన చేయనున్నారని టాక్ నడుస్తోంది. ఇవాళ శోభా నాగిరెడ్డి జయంతి వేడుకల సందర్భంగా ఈ ప్రకటన వస్తుందని అంటున్నారు.

మంచు ఫ్యామిలీలో వివాదంలో మలుపులు

మంచు మోహన్ బాబు ఫ్యామిలీ 2019 ఎన్నికల్లో వైసీపీలో చేరారు. తర్వాత ఆ పార్టీ విజయం కోసం ప్రచారం కూడా చేశారు. తర్వాత కొన్ని రోజులకే ఆ పార్టీ నుంచి దూరంగా జరిగారు. 2024 ఎన్నికల్లో తటస్థంగా ఉండిపోయారు. ఆ ఫ్యామిలీలో విభేదాలు రావడంతో తలో చోట ఉంటున్నారు. మొన్న ఈ వివాదాలు తారాస్థాయికి చేరాయి. దీంతో వివాదం కేసులు, కోర్టులు, మీడియాకు చేరింది.

మరోసారి ఫ్యామిలీపై మనోజ్ ఆరోపణలు

వివాదం కొలిక్కి వచ్చిందని అనుకుంటున్న టైంలో ఆదివారంలో మంచు మనోజ్ మరో బాంబు పేల్చారు. తన ఇంటికి వచ్చిన మంచు విష్ణు తన ఫ్యామిలీకి హాని తలపెట్టేందుకు యత్నించారని ఆరోపించారు. తన ఇంటికి విద్యుత్ సరఫరా చేసే జనరేటర్‌లో పంచదార వేశారని చెప్పారు. ప్రస్తుతానికి ఎలాంటి హాని జరగకపోయినా కుటుంబానికి ప్రాణ హాని మాత్రం ఉందని ఆరోపించారు. సోమవారం పోలీసులకు దీనిపై ఫిర్యాదు చేస్తానని చెప్పిన మనోజ్ ఇవాళ నంద్యాల బయల్దేరి వెళ్లారు.

రాజకీయాల్లోకి మనోజ్ దంపతులు వచ్చే అవకాశం

శోభా నాగిరెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొని తన రాజకీయ అరంగేట్రం విషయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. ఇప్పటికే మౌనిక తరపు బంధువులు రాజకీయాల్లో ఉన్నారు. ఆమె అక్కడ అఖిల ప్రియ టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. గతంలో మంత్రిగా కూడా చేశారు. వాళఅల పేరెంట్స్ కూడా టీడీపీ, వైసీపీ, ప్రజారాజ్యం పార్టీల్లో పని చేశారు. 2014 ఎన్నికల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో శోభా నాగిరెడ్డి మృతి చెందారు. ఆమె వారసురాలిగా అఖిల ప్రియ రాజకీయాల్లోకి వచ్చారు. 12 మార్చి 2017న భూమా నాగిరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. అప్పటి నుంచి ఆయన కుమారుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి కూడా ఎమ్మెల్యేగా పనిచేశారు. తండ్రి మరణం తర్వాత ఆయన



ఎమ్మెల్యే అయ్యారు. వారి స్ఫూర్తితోనే మంచు మనోజ్ దంపతులు కూడా రాజకీయాల్లోకి వస్తున్నారని తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో నంద్యాల వెళ్లన మంచు మనోజ్, మౌనిక దంపతులు రాజకీయాల్లోకి ప్రవేశించే విషయాన్ని ప్రకటించనున్నారు. అక్క, తమ్ముడు, మామయ్య బీజేపీలో ఉంటే వీళ్లు మాత్రం జనసేనలోకి వెళ్లబోతున్నారని తెలుస్తోంది. ఇప్పటికే టీడీపీలో ఉన్న ఈ కుటుంబంలో విభేదాలు చాలానే ఉన్నాయి. అందుకే ఎలాంటి ఇబ్బంది లేకుండా జనసేనను ఎంచుకున్నట్టు చెబుతున్నారు.

# ‘మాకు తెలంగాణ బియ్యం కావాలి’




హైదరాబాద్,తెలంగాణ బియ్యానికి డిమాండ్ పెరుగుతోంది. దేశంలోని 11 రాష్ట్రాలతో పాటు.. విదేశాల నుంచి కూడా తెలంగాణ బియ్యం కావాలన్న డిమాండ్లు పెరుగుతున్నాయి. ఫిలిప్పీన్స్ నుంచి బియ్యం కావాలంటూ తెలంగాణ పౌర సరఫరాల శాఖకు రిక్వెస్టులు అందాయి. ఇప్పటికే ఆ దేశ ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు కూడా జరుపుతోంది. అయితే ఫిలిప్పీన్స్ దొడ్డు రకం బియ్యం కావాలని కోరుతోంది. నిజానికి ఆ దేశం ఇప్పటికే లక్ష టన్నుల బియ్యం తీసుకుంటుంది కూడా. మరో తొమ్మిది లక్షల టన్నుల వరకు కావాలని కోరుతోంది ఫిలిప్పీన్స్. అయితే ఇందులో బియ్యం రూపంలో కొంచెం.. ధాన్యం రూపంలో కొంచెం.. ఇవ్వాలని కోరుతోంది ఫిలిప్పీన్స్.సాధారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించే కస్టమ్ మిల్లింగ్ రైస్‌లో 25 శాతం వరకు నూకలకు అనుమతి ఉంటుంది. ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ ఇదే విధానంలో బియ్యాన్ని అందజేస్తారు. అయితే ఫిలిప్పీన్స్ సర్కారు మాత్రం ఈ నిష్పత్తికి అంగీకకరించలేదు. తమ దేశానికి పంపించే బియ్యంలో 50 శాతం వరకు నూకలు ఉన్నా పర్వాలేదని చెప్పినట్టు తెలుస్తోంది.నిజానిక ధాన్యం సేకరణ ప్రక్రియలో ఖరీఫ్ సీజన్ నుంచి బ్యాంకు గ్యారంటీ వంటి నిబంధనలను ప్రభుత్వం విధించింది. దాంతో కొందరు మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్‌కు దూరంగా ఉంటామని తెలిపారు. మరికొందరు తాము తీసుకున్న వడ్లను బియ్యంగా ఇచ్చేందుకు ఏడాది, రెండేళ్ల వరకు టైమ్ తీసుకుంటున్నారు. ఈ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి ఇచ్చి, వాటిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసిన తర్వాతే పౌరసరఫరాల శాఖకు డబ్బులు అందుతున్నాయి. మరోవైపు రైతుల నుంచి ధాన్యం సేకరణకు బ్యాంకుల నుంచి ఏటా వేల కోట్ల అప్పులు చేస్తోంది. మిల్లర్లు ఆలస్యం చేస్తుండటంతో వందల కోట్ల వడ్డీని అదనంగా భరించాల్సి వస్తోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.బియ్యాన్ని ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తే అదనపు వడ్డీల భారం ఉండబోదంటున్నారు అధికారులు. దీనికి తగ్గట్టుగానే డబ్బులను 60 రోజుల్లోనే చెల్లించేలా ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం కుదుర్చుకోబోతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే మిల్లర్ల బెదిరింపులకు చెక్ పడినట్టే. ఇక దేశవ్యాప్తంగా కూడా తెలంగాణ బియ్యానికి డిమాండ్ పెరుగుతోంది. 11 రాష్ట్రాలు తెలంగాణ బియ్యంపై ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఈ మధ్య కాలంలో బియ్యం నాణ్యత పెరిగిందని.. అందుకే దేశవ్యాప్తంగా డిమాండ్ కూడా పెరిగిందంటున్నారు నిపుణులు.

# నిరుద్యోగులకు తీపి కబురు...

హైదరాబాద్, నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com